## పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**కొడంగల్,మే 2(ప్రభాతవార్త :** పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.1000 జరిమానా విధిస్తు వికారాబాద్ జిల్లా కోర్టు మొదటి అదనపు సెసన్స్ జడ్జీ సుదర్శన్ తీర్పు వెలువరించారు.కేసుకు సంబందించి జిల్లా ఎస్పీ కోటిరెడ్డి వెల్లడించిన వివరాల మేరకు..కొడంగల్ పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన అల్లాపురం నర్సిములు(40)పై కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 100/2022 అండర్ సెక్షన్ 376(3),506 ఐపిసి,సెక్షన్5(10,ఆర్/ డబ్ల్యు6 అఫ్ పోక్సో యాక్టు 2012,జేజే యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఇట్టి కేసులో కోర్టులో వాదోపవాదాలు విన్న తర్వాత నిందితుడిపై బలమైన సాక్షాధారాలు ఉండడంతో గౌరవ జిల్లా జడ్జీ నిందితుడికి జీవిత ఖైదు,రూ. 1000 జరిమానా విధిస్తు తీర్పు వెలువరించడం జరిగిందన్నారు.అలాగే బాధితురాలికి నష్ట పరిహారం కింద రూ.6లక్షలు మంజూరి చేయడం జరిగిందన్నారు.ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడేందుకు బల మైన వాదనాలు వినిపించిన అదనపు పిపి ఎం.అశోక్‌కుమార్,కేసులో మొదటి ఇన్వెష్టిగేషన్ అధికారి పరిగి డీఎస్పీ శ్రీనివాస్,2వ ఇన్వెష్టిగేషన్ ఆఫీసర్ కే.కరుణాసాగర్‌రెడ్డి,కొడంగల్ ఎస్సై రవిగౌడ్,సిడిఓ బి.సురేష్‌గౌడ్,లైసానింగ్ ఆఫీసర్‌లు వీరన్న,హషాన్,బ్రీఫింగ్ ఆఫీసర్ ఎస్.నిరంజన్‌గౌడ్‌లతో పాటు భరోసా అధికారులు స్నేహలత,స్రవంతిలతో పాటు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## పిల్లోనిగూడ రైల్వే క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



జీఎం అరుణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

**శంషాబాద్ మే2,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలం పిల్లోనిగూడ రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ లేదా బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో రైల్వే జీఎం అరుణ్ కుమార్‌ను చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి సమసనయ తీవ్రతను వివరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిల్లోనిగూడ వద్ద గూడ్స్ రైళ్లు గంటల తరబడి నిలబడడంతో గ్రామస్థులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని జిఎం దృష్టికి తీసుకెళ్లారు.జిఎం అరుణ్ కుమార్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టులు ఏర్పాటు

**-సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టుల ఏర్పాటుతో పటిష్ట నిఘా**
**-రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు**
**-జిల్లాలో 31 బ్లాక్‌స్పాట్‌లుగా గుర్తింపు**
**-వాహనాల రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**-రావులపల్లి చెక్‌పోస్టును తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**



కొడంగల్ మండలంలోని రావులపల్లి చెక్‌పోస్టులో రిజిస్ట్రర్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



తెలంగాణా-కర్నాటక రాష్ట్రాల సరిహద్దులోని కస్తూర్‌పల్లి చెక్‌పోస్టు సందర్శించిన ఎస్పీ

**కొడంగల్,మే 2(ప్రభాతవార్త**

కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా డబ్బులు,మద్యం రవాణాను అరికట్టేందుకు గాను తెలంగాణా,కార్నటక రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో 6 చెక్‌పోస్టుల ఏర్పాటుతో నిఘాను పటిష్టం చేసినట్లు జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఐపీస్ తెలిపారు.మంగళవారం కొడంగల్ మండల పరిధిలోని రావులపల్లి చెక్‌పోస్టును సందర్శించి వాహనాల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా వాహనాల రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ.... ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు తెలంగాణా- కర్నాటక సరిహద్దులోని రావులపల్లి,చంద్రకల్, కొత్లాపూర్,నవాంది, మైల్వార్, ఇందర్‌చెడ్,కరణ్‌కోట్ తదితర ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిఘా పెంచినట్లు తెలిపారు.కార్నటక వైపు వెళ్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని,ఎవ్వరైన వాహనాల్లో డబ్బులు తీసుకువెళ్తుంటే వాటికి సంభందించిన సరైన ఆధారాలు చూపించాలని లేని పక్షంలో సీజ్ చేయడం జరుగుతుందన్నారు.వివాహాల సీజన్ కావడంతో బంగారు అభరాణాలు తదితర వాటిని కొనుగోలు చేసిన పక్షంలో వాటికి సంభందించిన రసీదులు అందుబాటులో ఉంచుకొని తనిఖీల సమయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.అలాగే ఈనెల 10న కర్నాటక ఎన్నికల క్రమంలో 7,8,9 తేదిల్లో సరిహద్దులోని లాడ్జింగ్‌ల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టనున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఎస్పీ మాట్లాడుతు జిల్లాలో 31 బ్లాక్ స్పాట్‌లు గుర్తించడం జరిగిందని తెలిపారు.రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో గతంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం కొంత మేర తగ్గినట్లు చెప్పారు.హైద్రాబాద్-బిజాపూర్ జాతీయ రహదారిపై రేడియం స్టిక్కర్‌లతో ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చర్యలు తీసుకున్నట్లు పేరొన్నారు.రోడ్డు ప్రమాదాలు అధికంగా సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంటున్నాయని,ఇందులో అధిక శాతం హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలే ప్రమాదాలకు గురవుతున్నాయని వెల్లడించారు.హెల్మెట్‌ల వాడకంపై ఇటీవలే జిల్లా వ్యాప్తంగా గ్రామాల వారిగా సర్వే నిర్వహించగా 30శాతం మంది నేటికి హెల్మెట్‌లు వినియోగించక పోవడం,నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.హెల్మెట్‌ల వాడకంపై వాహనదారులకు త్వరలోనే ప్రజలకు అవగాహక కల్పిస్తామని పేర్కొన్నారు.ఈనెల 10 నుంచి ప్రత్యేక తనిఖీలు చేపట్టి ప్రతి పోలీస్‌స్టేషన్‌లో హెల్మెట్ ధరించడంపై ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు.అనంతరం కస్తూర్‌పల్లి సమీపంలో గల కర్నాటక చెక్‌పోస్టును సందర్శించారు.కార్యక్రమంలో డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి,సీఐ శంకర్,ఎస్సైలు రవిగౌడ్,రమేష్‌లతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకుంటాం

**- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**



పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

**కొందుర్గు, మే 2, (ప్రభాతవార్త) :**

అకాల వడగండ్ల వర్షంచేత పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకొని ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం నాడు ఆయన గత రెండురోజుల క్రితం మండలంలోని ఆగిర్యాల, వెంకిర్యాల తదితర గ్రామాలల్లో పంట నష్టం జరిగిన పొలలనను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతులను ఓదార్చారు. పంట నష్టం అంచన వేసి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యాటనలో తహసీల్దార్ రమేష్‌కుమార్, ఏఈఓ శ్రీశైలం, నాయకులు శ్రీధర్‌రెడ్డి, భీంసేన్, కుర్వ శ్రీను, సున్నాల శ్రీను, అబ్దుల్ కలాం పాల్గొన్నారు.

## గ్రామకంఠం సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

**-ఇంచార్జీ కలెక్టర్ రాహుల్ శర్మ**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

గ్రామకంఠం సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు.మంగళవారం పరిగి మున్సిపల్ పరిధిలోని న్యామత్ నగర్‌లో చేపట్టిన లే ఔట్లను,పరిగి మండలం బసిరెడ్డిపల్లి,పల్లె ప్రకృతి వనం,నర్సరీ,సెరిగేషన్,కంపోస్ట్ షెడ్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్లాటింగ్ లే ఔట్స్‌లను ప్రభుత్వ నిబంధనల మేరకు చేపట్టాలన్నారు.లే అవుట్‌లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.న్యామత్ నగర్‌లో చేపడుతున్న ప్లాట్ల లేఔట్లను ఆయన పరిశీలించారు.హరితహారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధంగా ఉంచాలని,మొక్కలు వేపుగా ఉండేలా చూడాలన్నారు.నర్సరీ నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్,ఎంపిఓ దయానంద్,ఎపిఓ ఉష,ఐసి ప్రభాకర్,బసిరెడ్డిపల్లి సర్పంచ్ సూరప్ప,తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**- జిల్లా కలెక్టరేట్ ముందు ఐదవ రోజుకు చేరిన ధర్నా**



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 2, ప్రభాతవార్త**

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని (రెగ్యులరైజ్)చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు జిల్లాకు చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ధర్నాను కొనసాగిస్తున్నారు. మంగళవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ముందు ఐదవ రోజున జూనియర్‌పంచాయతీ కార్యదర్శులు ధర్నా కొనసాగింది. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమితులై ప్రొబేషనరీ నాలుగేళ్ల పూర్తి అయినా ఇంత వరకు రెగ్యులరైజ్ చేయకపోవటం దారుణమని పలువురు జూనియర్ కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర వ్యాప్తంగ సమ్మె చేస్తున్నందున ప్రభుత్వం సమస్యలను గుర్తించి పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మేడ్చల్ జిల్లాలో 61 గ్రామపంచాయతీలు ఉండగ 30 గ్రామపంచాయతీల్లో ఓపీస్, జెపిఎస్ లే పనిచేస్తున్నారని అన్నారు. సమ్మెకు దిగటం వల్ల గ్రామాలలో సమస్యలు పెరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమితులై నాలుగేళ్ల ప్రొభేషనరీ కాలపరిమితి కూడ పూర్తి జరిగినందున వెంటనే ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. గత నెల 28వ తేదీ నుంచి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు దిగారు. జిల్లా కలెక్టరేట్ వద్ద గత ఐదు రోజుల నుంచి ధర్నా చేస్తూ తమ నిరసనలు తెలుపుతూ సమస్యను పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ ఉన్నారు. జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ చేయాలని, విధి నిర్వాహణలో ఉండి మృతిచెందిన వారికి రూ.50లక్షలు ఇవ్వాలని, క్షతగాత్రులకు రూ.20లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. దీనిలో మేడ్చల్ జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు దేవేందర్, పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నేరెడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమీషనరేట్‌లో రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్

# మైనింగ్ పరిశ్రమను తొలగించాలని బిజెపి ధర్నా



ఆమనగల్లు తహశీల్దారు కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, మే02, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సాకిబండతండా సమీపంలో నిర్వహిస్తున్న మైనింగ్ పరిశ్రమ అనుమతులను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి రైతులు, ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం అక్కడి నుండి పరిశ్రమను ఎత్తివేయాలని బిజేపి రాష్ట్ర నేత, జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. మైనింగ్‌కు వ్యతిరేకంగా ఆంధోళన చేపడుతున్న తండావాసులపై ఆమనగల్లు ఎస్ఐ సుందరయ్య, అక్రమ కేసులు బనాయించారని, అక్రమ కేసులు నమోదు చేసిన ఎస్ఐ, మైనింగ్ ఏర్పాటుకు అక్రమంగా అనుమతులు ఇచ్చిన తహాశీల్దారు జ్యోతిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు ధర్నాలో డిమాండ్ చేశారు. గిరిజనులపై కేసులు, మైనింగ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఆమనగల్లు పట్టణంలోని తహాశీల్దారు కార్యాలయం ఎదుట మంగళవారం ఆయా ప్రాంతాల రైతులతో కలిసి భారతీయ జనతా పార్టీ ఆంధోళన చేపట్టి తహాశీల్దారు కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించింది. ధర్నాకు జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్‌లు హాజరైనారు. ఈసంధర్భంగా ఆంధోళనకారులు స్థానిక ఎస్ఐ సుందరయ్య, తహాశీల్దారు జ్యోతి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాదాపు గంట పాటు ఆంధోళన చేపట్టి మైనింగ్ ఎత్తివేయకపోతే ఆంధోళనను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈసంధర్భంగా ధర్నాలో బిజేపి నేత తల్లోజు ఆచారి మాట్లాడుతూ ఆమనగల్లు మండల పరిధిలోని సాకిబండతండా సమీపంలో మైనింగ్ పరిశ్రమను ఎత్తివేయడానికి తండావాసులు నెలల తరబడి ఆంధోళన చేపడుతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. మైనింగ్ మాఫియాకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ వెన్నుదన్నుగా ఉన్నారని, దీంతోనే అధికారులు అక్రమ మార్గంలో అనుమతులు ఇచ్చారని ఆచారి ఆరోపించారు. మైనింగ్ పరిశ్రమలో ఎమ్మెల్యే అల్లుడికి వాటా ఉన్నందున ఆయన మైనింగ్ పరిశ్రమకు మద్దతు పలుకుతున్నారన్నారు. మైనింగ్ పరిశ్రమతో చుట్టు ప్రక్కల ప్రాంతాల గిరిజనులు ఆవేదన చెందుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, తండావాసుల ఆంధోళనలను పట్టించుకోవడంలేదని ఆచారి ఘాటుగా విమర్శించారు. ఆమనగల్లు ఎస్ఐ సుందరయ్య, తహాశీల్దారు జ్యోతి మైనింగ్ మాఫియాకు సహకరిస్తున్నారని, ఆంధోళన చేపడుతున్న గిరిజన యువకులు, తండావాసులపై అక్రమ కేసులు బనాయించి భయపెడుతున్నారని విమర్శించారు. మాఫియాకు సహకరిస్తున్న సుందరయ్యను వెంటనే సస్పెండ్ చేయాలని, గిరిజనులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బిజేపి నేత ఆచారి డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో గోరటి నర్సింహ్మా, దుడ్డు కృష్ణయాదవ్, విష్ణు, రవిరాథోడ్, రాంరెడ్డి, కెకెశ్రీను, పత్యనాయక్, బాలు, చెన్నకేశవులు, గోరటి యాదగిరి, మన్యనాయక్, రాములాల్, గోపి, హరిలాలా, జంగంసాయిలు, నరేందర్, రాజేందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు



వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవాలయం

**ఘట్‌కేసర్, మే 2, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 4 నుంచి 8 వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈమేరకు బ్రహ్మోత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ప్రజాప్రతినిధులు, ఆలయ ఈఓలు చేస్తున్నారు. ఇక్కడ స్వయంభుగా వెలిసిన శ్రీఅలువేలుమంగ సహిత శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామికి భక్తులు భక్తి, శ్రద్ధలతో కొలుస్తారు. గురువారం సాయంత్రం సాముహిక విష్ణుసమస్రనామ పారాయణం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, దీక్షాధారణ దీక్ష సంకల్పం, రక్షాబంధన, అంకురార్పణ, అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణం, ఈనెల 5న శుద్ధపౌర్ణమి నిత్యహోమం, ఉదయం 10:30 గంటలకు స్వామి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం 5 గంటలకు హనుమంతసేవ, 6న నిత్యహోమం, నివేదన, సాయంత్రం 7 గంటలకు గరుడసేవ, 7న ఉదయం 7 గంటలకు రథోత్సవం, సాయంత్రం 5 గంటలకు శేషవాహన సేవ, 8న చక్రతీర్థం, మంత్రపుష్పం, ఉదయం 10:30 గంటలకు సాముహిక శ్రీసత్యనారాయణ స్వామి వత్రం తదతర పూజ కార్యక్రమాలు జరుగుతయని నిర్వహకులు తెలిపారు.

### అక్రమ లేఔట్‌పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఘట్‌కేసర్, మే 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మ ండలం చౌదరిగూడలోని అక్రమ లేఔట్‌లో జరుగుతున్న కట్టడాలపై ఎంపిటిసి, వార్డుసభ్యులు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. చౌదరిగూడ సర్వేనంబర్ 714లో అక్రమంగా లేఔట్ చేసి హెచ్ఎండిఏ, గ్రామపంచాయతీలకు రావాల్సిన ఆదాయానికి గండి కొడుతూ నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. చనిపోయిన సర్పంచ్ మన్నెం రంగారెడ్డి సంతకం ఫోర్జరీ చేసి అక్రమ వెంచర్ చేశారని పార్కు స్థలం లేకుండా స్థలాలు అమ్మి ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. సర్వేనంబర్ 714లో 4 ఎకరాల భూమిని 2000 సంవత్సరంలో కట్ట శంకరయ్య నుంచి శ్రీనివాస్‌గౌడ్, జి.విజయ్ కుమార్‌రెడ్డి, టి.బాలరాజేశం, సిహెచ్.నరేందర్, వేణుగోపాల్‌యాదవ్‌లు జీపీఏ చేసుకున్నారు. అక్రమంగా లేఔట్ చేసి ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి,వార్డుసభ్యులు కొంగరి శంకర్‌గౌడ్, రడమల్ల భోజిరెడ్డి, బండ్లగూడెం వాణి, మంద స్వామిదాస్, పసులాది నవ్య, పులకంటి సంయుక్త, పాలడుగు అరుంధతి, మంచాల సుధాకర్, కుర్ర స్వామి, బిలకంటి స్వాతిలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2లక్షల ఉద్యోగాలు భర్తీ

**-వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది**
**- 13న షాబాద్‌కు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతం చేయాలి**
**-డీసీసీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి**



కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు

**షాబాద్, మే 2, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని డీసీసీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి తెలిపారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని ఆస్పల్లిగూడ వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ఈకార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందన్నారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పూర్తి చేసి ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పుడు పనులు చేయకుండానే ఏం ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. రంగారెడ్డి-పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని సచివాలయంలో మంత్రులతో సమావేశం నిర్వహించిన సీఎం కేసీఆర్‌కు తొమ్మిదిన్నర సంవత్సరాలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనకు అనాటి నిజాం పాలనకు ఏమాత్రం తేడా లేదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, విద్యావంతులు, మేధావులను భాగస్వామ్యం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మళ్లి ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణామాఫీ, రూ.5వందలకే గ్యాస్, దళిత, గిరిజనులకు 3ఎకరాల భూమి, ధరణి పోర్టల్ తొలగిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ హయంలో రూ.400ఉన్న గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం రూ.1200లకు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీం భరత్, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, టీపీసీసీ ఎస్సీసెల్ విభాగం ఉపాధ్యక్షులు షాబాద్ దర్శన్ మాట్లాడుతూ... చేయి చేయి కలిపి బంగారు తెలంగాణ నిర్మించే దిశగా అడుగులు వేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి కేవలం ప్రకటనలకే పరిమితమైందన్నారు. రాష్ట్రంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయని, వాటిపై పోరాటం సాగించి పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈనెల 13వ తేదీన షాబాద్ మండలానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వస్తుందని చెప్పారు. ఈయాత్రను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఉదయ్‌మోహన్‌రెడ్డి, రాంరెడ్డి, భార్గవరాం, దేశమల్ల ఆంజనేయులు, మధుసూద్‌రెడ్డి, చేవెళ్ల స్వామి, మహిళా అధ్యక్షురాలు అశ్విని, వివిధ మండలాల అధ్యక్షులు మాణెయ్య, వీరేందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, పెంటయ్య, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, వెంకట్‌రెడ్డి, సర్పంచులు సుబ్రమణ్వేరీ, ప్రతాప్‌రెడ్డి, రవీందర్, ఆంజనేయులు, చేవెళ్ల స్వామి, శేఖర్, ఖుద్దూస్, అప్సర్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరాంనగర్, ఎంపీటీసీ రాంరెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం యువజన అధ్యక్షులు పెంట్టారెడ్డి, కొండల్‌యాదవ్, చాకలి అంజి, నర్సింలు ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

**-11 క్వింటాళ్ళ రేషన్ బియ్యం స్వాధీనం...ఆటో సీజ్**



అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను పట్టుకున్న పోలీసులు

**పెద్దేముల్,మే 2ప్రభాతవార్త**

అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 11 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యం పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన పెద్దేముల్ గ్రామ శివారులో చోటుచేసుకుంది.,సంఘటనకు సంభందించి ఎస్సై అన్వేష్ రెడ్డి కథనం మేరకు..మంగళవారం నమ్మదగిన సమాచారం మేరకు ఉదయం 6:30 గంటల ప్రాంతంలో పెద్దేముల్ గ్రామ శివారులో అక్రమంగా పీడీఎస్ బియ్యం ఆటోలో రవాణా జరుగుతుందని పక్కా సమాచారంతో డీటీ(సీఎస్) శ్రీనివాసులు,ఎస్సై అన్వేష్‌కుమార్‌లు ఆటోనెంబర్ టీఎస్34 టీఏ 1704ను తనిఖీ చేయగా 11 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యం పట్టుబడిందని తెలిపారు.అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని స్వాదీనం చేసుకోవడం జరిగిం దన్నారు.బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను సీజ్ చేసి ఆటో డ్రైవర్ అర్బజ్ ను అదుపులోకి తీసుకొని పంచానామా నిర్వహించి కేసు నమోదు చేసిన ట్లు ఎస్సై తెలిపారు.

## అన్నోజిగూడలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి వెయ్యి రూపాయల జీతం పెంచినందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, మే 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతుందని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. మే డే సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల జీతాలు వెయ్యి రూపాయలు పెంచినందుకు పోచారం మున్సిపల్ అన్నోజిగూడ భూగర్భ వంతెన వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచడం పట్ల హర్షిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల జీవితాల్లో వెలుగు నింపడానికి సీఎం కేసీఆర్ జీతాలు పెంచడం తీసుకున్న నిర్ణయం హర్షదాయకమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సీఎం చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్న వారిలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మున్సిపల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు జి. బాలేశ్, ప్రధాన కార్యదర్శి ఎన్. శేఖర్ ముదిరాజ్, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఎంపిపి మద్దతు



కార్యదర్శుల సమ్మెలో పాల్గొన్న ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్

**తలకొండపల్లి మే2,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో జూనియర్ మరియు ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె ఐదవ రోజుకు చేరింది.మంగళవారం ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం సమ్మె శిబిరాన్ని సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ...ఈ నెల 6వ తేదిన మండలంలో జరిగే జనరల్ బాడీ సమావేశంలో జూనియర్ మరియు ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపిస్తామని ఎంపిపి తెలిపారు.కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసి సేవలు వినియోగించుకోవాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎం ఉషా

**జిల్లెడు చౌదరిగూడ, మే 02,(ప్రభాతవార్త):** గ్రామాల్లోని ప్రజలు ఆర్‌టీసి సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని షాద్‌నగర్ ఆర్‌టీసి డిపో మేనేజర్ ఉషా అన్నారు. ప్రజల వద్దకు ఆర్‌టీసి సేవలు కార్యక్రమంలో భాగంగ మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ పందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్‌టీసి ప్రయాణం సురక్షితమని ప్రయాణికులు ఆర్‌టీసి బస్సులలోనే ప్రయాణించాలని సూచించారు. ముజాహిద్‌పూర్ మీదుగా కుల్కచర్ల వెల్లే బస్సును పునరుద్ధించాలని గ్రామ సర్పంచ్ భూపాలచారి డీఎంను కోరారు. అలాగె గాలిగూడ నైట్ వౌట్ బస్సును మల్లి ప్రారంబించాలని ఆయన కోరారు. దీనికి డీఎం సానుకులంగ స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టేంట్ మెనేజర్ సుధాకర్, వెంకటేష్, అర్జున్, భూషనం, గ్రామస్థులు లింగంగౌడ్, ఇద్రిస్, సుధాకర్‌రెడ్డి, బాల్‌రాజు, నర్సింహులు, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయకూడదు

**షాబాద్, మే 2, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని ముద్దెంగూడ ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన ఎర్రోనిగూడ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని, శరీర అవయవాలల్లో అన్నింటికన్న కీలకమైనవి, ముఖ్యమైనవి కళ్లు అని తెలిపారు. కంటికి వచ్చు జబ్బులను ఎప్పుడు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేది చూపు ఒక్కటేనన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శకుంతల, గ్రామస్థులు మల్లారెడ్డి, రాంరెడ్డి, నర్సింహ్మారెడ్డి, మల్లయ్య, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భక్తి భావం పెంచుకోవాలి : ఎమ్మెల్యే

**కొందుర్గు, మే 2, (ప్రభాతవార్త) :** ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపొందించుకోవాలని అప్పుడే సమాజం ప్రశాంతంగా ఉంటుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం ఆయన కొందుర్గులో శ్రీ గణపతి, స్వయంభబు పచ్చలు ఆంజనేయ స్వామి, ధ్వజస్థంభం, నాగదేవత, శివలింగం నంది స్థిర ప్రతిష్టాపన కార్యక్రమాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సహ కమిటీ వారు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, సర్పంచి కావలి ఆదిలక్ష్మీ యాదయ్య, బీఆర్ఎస్ మహిళ నాయకురాలు శివజ్యోతి పటేల్, నాయకులు రాజా రమేష్‌రెడ్డి, గోపాల్, జీబీ కృష్ణ, దర్గా రాంచందర్, టి.లాలప్ప, శ్రీదర్‌రెడ్డి, సున్నాల శ్రీను, బోయ శంకర్ శ్రీశైలం, ఆంజయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలి

**కొడంగల్,మే 2ప్రభాతవార్త**

భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బీఆర్‌టియు అనుబంధ) జిల్లా అద్యక్షులు టైగర్ బి.కృష్ణయ్య తెలంగాణా గ్రామీణ ఆరోగ్య ఆశా కార్యకర్తల సంఘం(బిఆర్టియు అనుబంధ) అద్యక్షురాలు పి.మంజుల అద్వర్యంలో బుధవారం కొడంగల్ పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతు కేంద్రంలో బీజేపీ,మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తు మేడే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్యక్రమానికి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతున్నారని ఇందుకుగాను ఆశా,అంగన్‌వాడీ ,గ్రామపంచాయతీ ఉద్యోగులు,మున్సిపల్ కార్మికులు,విఒఏలు, వీఆర్ఏలు,ఐకేపీ ఉద్యోగులు,విద్యుత్ ఉద్యోగులు,హమాలీ కార్మికులు,ఆటో కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు,ప్రైవేట్ కంపెనీల కార్మికులతో ఇతరాత్ర రంగాల కార్మికులు పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

# ఆదర్శ మున్సిపాలిటీయే లక్ష్యం : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



అంతర్గత మురుగు కాలువ పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు.

**షాద్‌నగర్, మే 2, (ప్రభాతవార్త) :** షాద్‌నర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, అందుకు అనుగుణంగా అన్ని రంగాల్లో షాద్‌నగర్ మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తున్నామని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 3, 4వ వార్డులలో పలు అభివృద్ధి పనులకు గాను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ భూమి పూజలు చేశారు. 4వ వార్డులో 25 లక్షలతో అంతర్గత మురుగు కాలువ నిర్మాణ పనులకు, 3వ వార్డులో 4లక్షలతో మందుల కమ్యూనిటీ హాల్ అదనపు పనులకు స్థానిక మున్సిపల్ చైర్మన్, వార్డు సభ్యులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ.... మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో అంతర్గత మురుగు కాలువలను నిర్మిస్తూ, సీసీ రోడ్లను నిర్మిస్తున్నామని, అదేవిధంగా వీధి దీపాలు, మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఇంటింటికి నల్ల కనెక్షన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. అభివృద్ధి పనులకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని, వారి సహకారంతో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, ఆయా వార్డు కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల శ్రమను దోచుకుంటున్నారు

- బిజెపి సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి
- జూనియర్ కార్యదర్శుల నిరవదిక సమ్మెకు మద్దతు తెలిపిన బిజెపి



సమ్మెకు మద్దతు తెలుపుతున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి.

**షాద్‌నగర్, మే 2, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల శ్రమను దోచుకుంటున్నారని, నాలుగు సంవత్సరాలు అయిన వారిని పర్మినెంట్ చేయకుండా వట్టి చాకిరి చేయిస్తున్నారని బీజేపీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఆరోపించారు. గత ఐదు రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవదిక సమ్మెకు మంగళవారం బీజేపీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి హాజరై వారికి మద్దతుగా సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేని విధంగా నాలుగేళ్ల పురోహిబిషన్ పీరియడ్‌ని పెట్టి, ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఉండే భద్రత లేకుండా వాళ్ల కుటుంబాలను అభద్రతాభావానికి, తెలంగాణ ఉద్యమంలో ఎంతో భూమిక వహించిన, పీజీలు పీహెచ్‌డీలు చేసిన విద్యావంతులు ఈ పంచాయతీ కార్యదర్శుల పోస్టులలో ఉన్నారని, నాలుగేళ్ల ప్రోహిబిషన్ పిరియడ్ కంప్లీట్ అయిన వారిని పర్మినెంట్ చేయకుండా వట్టి చాకిరి చేయిస్తున్నారని, వాళ్ల శ్రమను దోచుకుంటున్నారని ఆయన మండి పడ్డారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం ఈ జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా వీరితో సేవలు చేయించుకున్న సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీలకు అతీతంగా వచ్చి వీరి సమ్మెకు మద్దతు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఎస్‌టీ సెల్ అధ్యక్షుల నియామకాలు



మహేశ్‌గౌడ్ నుంచి ఎస్‌టీ సెల్ అధ్యక్షులుగా నియామకపత్రం అందుకుటుంటున్న విజయ్‌నాయక్

**ఘట్‌కేసర్, మే 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి అనుబంధ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. మేడ్చల్ మండలం, పోచారం మున్సిపాలిటీలకు ఎస్‌టీ సెల్ అధ్యక్షులను నియమించారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్, జిల్లా ఎస్‌టీ సెల్ అధ్యక్షులు తేజవత్ గణేశ్‌నాయక్, మేడ్చల్ నియోజకవర్గ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేశ్ నాయక్‌ల చేతుల మీదుగా అధ్యక్షులుకు నియామకపు పత్రాలను అందజేశారు. మేడ్చల్ మండల ఎస్‌టీ విభాగం అధ్యక్షులుగా మాలవత్ ఆకాష్‌నాయక్, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులుగా గుగులోతు విజయ్‌నాయక్‌లు నియమితులయ్యారు. ఈసందర్భంగా ఎస్‌టీ విభాగాలను పటిష్టం చేయాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, పోచారం మున్సిపల్ బిసి సెల్ అధ్యక్షులు వరికుప్పల వెంకటేశ్, ఘట్‌కేసర్ మండల ఎస్‌టీ సెల్ అధ్యక్షులు బానోత్ శ్రావణ్ నాయక్, నాయకులు పుల్లారెడ్డి, అనిల్‌నాయక్, సంతోష్‌నాయక్, బాబురావు, సురేశ్, నవీణ్, సురేశ్, రవి, శివ, భుక్యా, మనోజ్, సుమన్, సురేశ్, సాయికుమార్ పాల్గొన్నారు.

### జైరాంతాండాలో అంగరంగ వైభవంగా శ్రీ దుర్గా మాత జాతర ఉత్సవాలు

**పెద్దేముల్, మే 2, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని జైరాంతాండాలో శ్రీ దుర్గా మాత జాతర ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జాతర ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. అశేష జనవాహిని సమక్షంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లపాపలను సల్లంగా చూడాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారిని శ్రీ తుకాసాబ్ మహరాజ్ కొన్ని సంవత్సరాల క్రితం స్థాపించినారని స్థానికులు చెబుతున్నారు. పూజారి చావుసింగ్, మాజీ సర్పంచ్ బాబుసింగ్,హెడ్‌కానిస్టేబుల్ కమలాకర్, నర్సింగ్, రాంశెట్టి, పుండాలిక శంకర్‌ల అధ్వర్యంలో జాతర ఉత్సవాలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహన్ని రెండు సంవత్సరాల క్రితం జైపూర్ నుంచి కమలాకర్ హెడ్‌కానిస్టేబుల్ తెప్పించి విగ్రహ ప్రతిష్టాపన చేసినట్లు తెలిపారు.

## డ్రైనేజీ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేయాలని వినతి



మంత్రి మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, మే 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.5 కోట్లు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ మంత్రిని కోరారు. ఈమేరకు మంగళవారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని ఆయన నివాసంలో కలిసి నిధుల కోసం వినతిపత్రం అందజేశారు. మున్సిపల్‌లో నూతన రోడ్ల నిర్మాణానికి రూ.1.70 కోట్ల నిధులు కేటాయించినందుకు ఆమె మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో సాధారణ నిధులు తక్కువగా ఉండటంతో నిర్మాణ పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా డ్రైనేజీ సమస్యలు వస్తున్నాయని వరద నీరు ఇళ్లలోకి వస్తుందని ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. పట్టణంలో అవసరమైన చోట్ల డ్రైనేజీ నిర్మాణం చేసేందుకు ప్రత్యేక నిధులు రూ.5 కోట్లు నిధులు మంజూరు చేయాలని చైర్‌పర్సన్ పావనియాదవ్ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట 10వ వార్డు కౌన్సిలర్ బర్ల శశికళ ఉన్నారు.

### వరదనీటితో ఎన్‌ఎఫ్‌సీకాలనీ వాసులకు ఇక్కట్లు

**ఘట్‌కేసర్, మే 2, ప్రభాతవార :** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో భారీవర్షాల కారణంగా వరదనీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 2వ వార్డు పరిధిలో రోడ్డు ఎత్తుగా ఉండటంతో వర్షపు నీరు పలు ఇళ్లలోకి ప్రవేశించి సామాన్లు తడిసిపోయాయి. డ్రైనేజీలో వరద సమస్యతో గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు వర్షం వస్తే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి ఆందోళన వ్యక్తం చేశారు. ఈసమస్యపై ఆమె ఇటీవల మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. డ్రైనేజీ నిలిచిపోయి బురదనీరు ఇళ్లలోకి వస్తుండంతో మాన్‌హోల్ వద్ద జెట్ యంత్రంతో మట్టిని తొలగించి వాటర్‌ట్యాంకర్ ద్వారా శుభ్రం చేశారు. కౌన్సిలర్ రమాదేవి దగ్గరుండి పరిశుభ్రత పనులు చేయించారు.



ఎన్‌ఎఫ్‌సీనగర్ లో డ్రైనేజీ శుభ్రం చేయిస్తున్న కౌన్సిలర్ రమాదేవి ( ఇళ్లలోకి వచ్చిన వరదనీరు)

## నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 2, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరుగుతున్నందున జిల్లా పరిషత్ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. మేడ్చల్ జిల్లాలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన జడ్పీ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11గంటలకు ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి జడ్పీ సిఇఒ దేవసహాయం జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వాహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. దీనిలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపి రేవంత్‌రెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్లు, జడ్పీవైస్‌చైర్మన్, జడ్పీటిసిలు, కోఆప్షన్‌సభ్యులు, ఎంపిపిలు, జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లాకు సంబంధించి చైర్మన్లు, నామినేటెడ్ చైర్మన్లు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొననున్నారు. మేడ్చల్ జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న పలు సమస్యలను, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల విషయాలపై పలువురు ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో లేవనెత్తనున్నారు.

### మక్తాలో వెంచర్‌పై హెచ్‌ఎండిఏ కమిషనర్‌కు ఫిర్యాదు

**ఘట్‌కేసర్, మే 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ మక్తాలో చేస్తున్న వెంచర్ నిర్వహకులు నిబంధనలను పాటించడం లేదని పులకంటి రాజశేఖర్‌రెడ్డి హెచ్‌ఎండిఏ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. చౌదరిగూడ సర్వేనంబర్ 879పార్ట్‌లో కౌసల్యనగర్ వద్ద నారాయణరావుచానల్ కాలువ పక్కన హెచ్‌ఎండిఏ లేఔట్ చేస్తున్నారని తెలిపారు. కాలువకు నిర్ణిత సెట్ బ్యాక్ లేకుండా బఫర్‌జోన్ పరిధిలో స్థలాన్ని ఆక్రమించి పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. కాలువ మీదుగా ఉన్న వంతెనను మూసి వేయడంతో గతంలో నుంచి ఉన్న పానాదిదారి లేక రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. చౌదరిగూడ పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినప్పటికి ఏలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లఘించి వెంచర్ చేస్తుండంతో హెచ్‌ఎండిఏ ఆదాయానికి గండి పడుతుందని ప్లాట్లు కొనుగోలు చేసిన వారు మోసపోతారని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రాజశేఖర్‌రెడ్డి కమీషనర్‌ను కోరారు.

## అనుమానాస్పదంగా వివాహిత మృతి

**మొయినాబాద్, మే 02, ప్రభాతవార్త :** అనుమానస్పదంగా ఓ వివాహిత మహిళ ఉరివేసుకోని మరణించిన సంఘటన మొయినాబాద్ మండల పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్ద మంగళారం గ్రామానికి చెందిన కుమ్మరి నవనీత (30) వృత్తి గృహిణి, భర్త అనిల్ కుమార్ వీరికి గత 9 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది, మృతురాలి భర్త అనీల్ తేది 2,05,2023 అందాజ రాత్రి 2గంటల సమయంలో వారి అత్తమామలకు ఫోన్‌చేసి మీ కూతురు ఉరివేసుకోని చనిపోయిందని ఫోన్‌చేశాడు, వారు ఎందుకని కారణమడుగగా నాకు తెలియదని చెప్పారు, మృతురాలి తల్లి కుమ్మరి లక్ష్మి ఇచ్చిన పిర్యాదు, తన అల్లుడైన అనీల్ ప్రతి రోజు మద్యం త్రాగి ఇంటికి వచ్చి నా కుతూరుతో రోజు గోడవపడేవాడని, మద్యం త్రాగి నా కూతురైన కుమ్మరి నవనీత కు ఇతర వ్యక్తులతో అక్రమ సంబందాన్ని అంటగట్టి రోజు వేదించేవాడని, తెలిపారు, తన కూతురు మరణం పై తన అల్లుడు అనీల్ పై పలు అనుమానాలు వ్యక్తంచేస్తు, పోలీసులకు పిర్యాదు ఇచ్చినారు, ఇట్టి విషయం పై పోలీసులు కేసు నమోదుచేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి, జడ్‌పిటిసి

**కొమురవెల్లి, మే 2, ప్రభాతవార్త :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధరను పొందాలని ఎంపిపి తలారి కీర్తనకిషన్, జడ్పీటిసి సిలువేరు సిద్దప్ప అన్నారు. మండల పరిధిలోని రాంసాగర్‌లో మంగళవారం ఐకెపి ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ తాడూరి రవీందర్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బి గ్రేడ్‌కు రూ.2040 చెల్లించడం జరుగుతుందన్నారు. రైతు పండించిన ప్రతి చివరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆందోళన చెందొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అనురాధ, వార్డు సభ్యులు పద్మ కనకచారి, వివో అధ్యక్షురాలు తతాడూరి శోభ మల్లేశం, కార్యదర్శి రాధిక సత్తిరెడ్డి, సురేందర్‌రెడ్డి, ప్రసాద్‌రావు,సీసీ బాబు, కొండల్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, యాదగిరి, శీను తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారుల అవసరాలు తీర్చడమే లక్ష్యం

**శామీర్ పేట మే2,ప్రభాతవార్త :** వినియోగదారు విభాగం,కంటికి ఆకర్షణీయంగా కనిపించే విలువైన జీవనశైలి ఎంపికలు కేవలం క్లిక్‌తో లభిస్తున్నాయి.అమేజాన్ ఫ్యాషన్ నెక్స్ట్ జన్ స్టోర్ ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది.జనరేషన్ జడ్ షాపర్స్ యొక్క విలక్షణమైన ఫ్యాషన్ అవసరాలకు సాధికారత కల్పించడానికి వారి అవసరాలు తీర్చడానికి రూపొందించబడింది.అమేజాన్ పై ఈ విలక్షణమైన స్టోర్ ఫ్రంట్ ఆరంభించడం ప్రస్తుతం మార్కెట్ అంతరాన్ని భర్తీ చేసి మరియు ఫ్యాషన్‌తో ప్రయోగాలు చేయాలని కోరుకుని,స్టైల్స్,సైజ్,బ్రాండ్స్,ఫిట్టింగ్ వంటి విభిన్న అవసరాలు కలిగిన జనరేషన్ జడ్ యొక్క నిర్దిష్టమైన అవసరాలు తీర్చే లక్ష్యాన్ని కలిగి ఉంది.

## బీమా చెక్కుల అందజేత

**వర్గల్, మే 2 (ప్రభాతవార్త):** మండలంలోని మజీద్‌పల్లి గ్రామంలో ద్యవని స్వామి కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా అతనికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును మంగళవారం రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు.

# ప్రజల సంక్షేమ పక్షపాతి కెసిఆర్



సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**కడ్తాల్, మే 2 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు నిరంతరం తపిస్తూ అనేక పథకాలు అమలు పరుస్తూ, హామీలను నెరవేరుస్తూ దేశంలో నంబర్ వన్‌గా నిలుస్తుందని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, వైస్ ఎంపిపి ఆనంద్ అన్నారు. మంగళవారం కడ్తాల్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులకు నెలవారి జీతభత్యం రూ. 1000లు పెంచినందున గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కెసిఆర్ పేదల పక్షపాతి అని నిరుపేదల సంక్షేమం కొరకు నిరంతరం శ్రమిస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన సచివాలయ భవనాన్ని సకల హంగులతో ప్రారంభించి, నూతన సచివాలయానికి డా.బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం ఎంతో సంతోషంగా ఉందని సంక్షేమ పథకాలతో దేశానికి మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది కెసిఆర్ తమపట్ల చూపించిన అభిమానానికి చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ మంగలపల్లి నరసింహ, ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు జహంగీర్ అలీ,రామచంద్రయ్య, నాగార్జున,వెంకటయ్య, మూడరవి, జంగయ్య పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి : జడ్‌పిటిసి



పెద్దేముల్‌లో జేపిఎస్‌లకు సంఘీభావం తెలుపుతున్న జడ్‌పిటిసి

**పెద్దేముల్, మే 2, ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చెయ్యాలని జడ్‌పిటిసి ధారాసింగ్ డిమాండ్ చేశారు. పెద్దేముల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో జేపిఎస్‌లు చేస్తున్న నిరవధిక సమ్మెకు జడ్‌పిటిసి ధారాసింగ్, సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్, మల్లేశం,కోటపల్లి మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేపిఎస్‌లకు ప్రమాద భీమా కల్పించి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చూడాలని డిమాండ్ చేశారు.నాలుగేళ్ళు గడిచిన వారిని రెగ్యులర్ చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. జేపిఎస్‌లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు. జేపిఎస్‌లకు రెగ్యులరైజ్ చేసే వరకు తాము వారి వెన్నంటే ఉంటామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జేపిఎస్‌లు చంద్రశేఖర్, సంజీవ్, ఆనంద్, క్రిష్ణ, సంధ్యారాణి, శ్రావన్‌కుమార్, మహేష్,వెంకట చైతన్య, స్నేహలత, వాణి,ఇంద్రజ,అరుణ, మునిరొద్దిన్, హేమలత, గోపాల్, పరమేష్, మోగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధితోనే సమాజం అభివృద్ధి

### -మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి



మున్సిపల్ చైర్మన్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్,అధ్యాపకులు

**కొడంగల్,మే 2ప్రభాతవార్త**

విద్యాభివృద్ధితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని,ఇందుకుగాను విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతుగా తోడ్పాటునందిస్తానని మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాం మున్సిపల్ చెర్మేన్‌ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు మున్సిపల్ చెర్మేన్ ప్రోత్సహంతోనే కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల న్యాక్‌కు వెళ్ళడం జరిగిందన్నారు.కళాశాలలో వాహనాలు నిలుపుకునేందుకు స్వంత ఖర్చులతో షెడ్డును నిర్మించడంతో ఫిబ్రవరి నెలలో న్యాక్‌కు ఎంపిక కావడానికి కలిసివచ్చిందన్నారు.అనంతరం మున్సిపల్ చెర్మేన్ మాటాడుతు విద్యార్థుల భవిష్యత్తు మీదనే సమాజం ఆధారపడి ఉందని కళాశాలకు నా శక్తి మేర సహాయం చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.కళాశాలలో ఇంగ్లీష్ బాషా దినోత్సవం,ప్రపంచ పుస్తక దినోత్సవం రోజు,నిశాల్ కార్యక్రమంతో పాటు మొదటి,మూడవ,నాలుగవ సెమిష్టర్లలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మున్సిపల్ చెర్మేన్ బహుమతులు అందజేశారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

### -భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తజనం

**శామీర్‌పేట, మే 2, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగాయి. ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. భారీ సంఖ్యలో భక్తజనం విచ్చేసి శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ఆ తరువాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం శామీర్‌పేటలోని శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. అల్వాల్ ప్రాంతానికి చెందిన దండకట్ల సురేశ్-జయంతి దంపతులు, కుమారుడు నిహాల్, కుమార్తె ప్రతీక వారి కుటుంబసభ్యులు (అన్నదాతలు) శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు చేసి ఆ తరువాత వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించటానికి వారు 15వేల రూపాయలు ఆలయ కమిటీ వారికి ముందుగా అందజేశారు. శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ తరపున అన్నదాన కార్యక్రమానికి చేయూత నిచ్చిన వారికి సభ్యులు దన్యవాదాలు తెలియజేశారు. అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి వారికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంకు పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి పాల్గొన్నారు. శామీర్‌పేట గౌడ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ వారు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమం,పాల్గొన్న భక్తజనం

## బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, మే 2,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చింతకుంట తాండకు చెందిన పలువురు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్, చందు నాయక్, గోపాల్ నాయక్, చందర్ నాయక్, వెంకట్‌నాయక్, రాజు, పడకంటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ శ్రమశక్తి అవార్డు అందుకున్న నాట్కో కార్మికుడు

**-మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రదానం**



మంత్రి చేతలు మీదుగా శ్రమశక్తి అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్ గౌడ్

**నందిగామ మే 2,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మకమైన ఉత్తమ శ్రమశక్తి అవార్డును నాట్కో కార్మికుడు శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ రవింద్రభారతీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు.నాట్కో మజ్దూర్ సంఘం తరపున జి.శ్రీనివాస్ గౌడ్ శ్రమశక్తి అవార్డు దక్కడం పట్ల నాట్కో యాజమాన్యం తోటి కార్మిక సంఘం నాయకులు ,కార్మికులు శ్రీనివాస్ గౌడ్‌ను అభినందిస్తూ పూలమాలలు శాలువాలు వేసి సన్మానించారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామసభ



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ చంద్రయ్య

**తలకొండపల్లి మే2,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో చేసిన పనుల గురించి సోషల్ ఆడిట్ పనులకు సర్పంచ్ చంద్రయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.గ్రామంలో ఉపాధి హామీ కింద చేసిన పనుల గురించి చర్చించారు.అదే విధంగా పనులు చేసినవారికి డబ్బులు పడ్డావా లేవా విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రయ్య,ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్ శీను,విలేజ్ సెక్రెటరీ బాలరాజ్,ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య, డిఆర్‌పి .సత్యనారాయణ వారి బృందం,గ్రామస్తులు,పాల్గొన్నారు.

## ధ్యానంతో సర్వరోగనివారణ

**జిల్లెడు చౌదరిగూడ, మే 02,(ప్రభాతవార్త):**
ధ్యానం చేయడం వల్లన సర్వరోగనివారణ జరుగుతుందని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటి ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా అంజనేయ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఫీర్జాపూర్, గంజల్ పహాడ్, కుర్వగడ్డ, చలివేంద్రంపల్లి గ్రామాల్లో ధ్యానంపై అవగాహన కార్యకర్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ధ్యాన్య చేయడం వల్లన వ్యాదులు తమ దరిచేరవని ఆయన పెర్కోన్నారు. నిత్యజీవితంతో ఎదుర్కోనే అనేక వత్తిడిలు ధ్యానం చేయడం వల్లన దరమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణరెడ్డి, వెంకటలక్ష్మీ, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, వరలక్ష్మీ పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలించిన టీఎ



నర్సరీలో వనసేవక్‌తో మాట్లాడుతున్న టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, మే 02,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులను టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధి హామీ పనులు, నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధల ప్రకారం పనులు చేయాలని ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టేంట్లు, రైతులు పాల్గొన్నారు.

## దేశంలోనే ఆదర్శవంతమైన స్కీం కంటి వెలుగు

**శంషాబాద్ మే2,ప్రభాతవార్త :** కంటి వెలుగు పథకం దేశంలోనే ఆదర్శవంతమైన పథకమని శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి పేర్కొన్నారు.14వ,వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని కమిషనర్ భోగేశ్వరులతో కలిసి ఆమె మంగళవారం ప్రారంభించారు.భారతదేశం గర్వించదగ్గ పథకాలతో కంటి వెలుగు ఒకటని ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ప్రజల కంటిచూపును మెరుగు పరచడం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు.ఈ పథకం అన్ని రాష్ట్రాల వారు ప్రవేశపెట్టడానికి ముందుకు వస్తున్నారని ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతో ప్రజలకు ఉపయోపడే అనేక స్కీంలను ప్రారంభించడం జరిగిందని వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ అన్నారు.సర్వేంద్రియం నయనం ప్రధానం అని పెద్దలు చెప్పిన విధంగా మనిషి శరీరంలోని అన్ని ఇంద్రియాల కన్నా కళ్ళు ఎంతో ప్రధానమైనవి అని వాటిని అత్యంత జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపారు.కంటి చూపు లేకుంటే ఈ రంగుల ప్రపంచాన్ని అందమైన లోకాన్ని చూడలేమని ప్రతి ఒక్కరికి కంటి చూపు అవసరాన్ని గుర్తించి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని గోపాల్ యాద్‌వ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దివ్య కో ఆప్షన్ నెంబర్ కవితా ప్రసాద్,స్థానిక నాయకులు బండి వెంకటేష్ యాదవ్, పాల్గొన్నారు.



కంటి వెలుగును ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు

# శంషాబాద్ మదనపల్లిలో వివాదం

**-రియల్ ఎస్టేట్ వ్యాపారిపై కేసు నమోదు**

**శంషాబాద్ మే2,ప్రభాతవార్త :**
శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపల్లి కొత్త తండా వద్ద శంషాబాద్‌కు చెందిన మైలారం సులోచన మైలారం కృష్ణకు చెందిన భూమిలో అక్రమంగా చొరబడిన చైతన్య కిరణ్ అనే ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.తమ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారంటూ దళిత రైతులు మైలారం సులోచన కిష్టయ్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రియల్ వ్యాపారి చైతన్య కిరణ్‌తో పాటు మరికొందరుపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...శంషాబాద్ మండలంలోని మదనపల్లి కొత్త తండా సర్వే నెంబర్ 50/69,50/85లోని 4 ఎకరాల వ్యవసాయ భూమిని 2019లో తాము పట్టాదారు అమూల్య వద్ద కొనుగోలు చేసినట్లు సులోచన కిష్టయ్య తెలిపారు.అయితే పాసు పుస్తకాలు లేకపోవడంతో 60శాతం డబ్బులు చెల్లించి మిగతా డబ్బులు రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించెలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు బాధితులు తెలిపారు.అయితే పట్టాదారులుతో ఒప్పందం ప్రకారం గత నాలుగేళ్లుగా భూమి తమ అధినంలోనే ఉన్నట్లు ఇందుకు సంబంధించి అంగీకార పత్రాలు రాసుకున్నట్లు తెలిపారు.ఇదిలా ఉండగా చైతన్య కిరణ్ అనే ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి అక్రమంగా తమ భూమిలోకి ప్రవేశించి ఆక్రమించుకుంటున్నారని సులోచన,కిష్టయ్య శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో బాధితుల ఫిర్యాదు మేరకు రియల్ ఎస్టేట్ వ్యాపారి చైతన్య కిరణ్‌తో పాటు మరికొందరిపై శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు.మరోవైపు సర్వేనెంబర్ 50లో స్థానిక సర్పంచ్,పంచాయతీ సెక్రెటరీ కుమ్మక్కై అక్రమంగా డోర్ నెంబర్లు మంజూరు చేశారని ఈ వ్యవహారంపై విచారణ జరిపించి సర్పంచ్‌తో పాటు పంచాయతీ సెక్రటరీపై చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామపంచాయతీ సభ్యులు లక్ష్మణ్, బద్దియ,ఎన్.బుజి.కె సునీత,కె.గాంగ్లి,వి వాలి అధికారులను డిమాండ్ చేశారు. పంచాయతీ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్పంచ్ దేవా నాయక్ గ్రామ కార్యదర్శి దొంగచాటుగా ఇంటి నెంబర్లు కేటాయించడం సమంజసం కాదని వారు తెలిపారు.దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.





భూమి సంబంధించిన పత్రాలను చూపిస్తున్న బాధితులు

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి : చైర్మన్ నరేందర్

**- కార్యక్రమాన్ని పరిశీలించిన డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ**



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ నరేందర్

**షాద్‌నగర్, మే 2, (ప్రభాతవార్త) :**
అంధత్వ నివారణే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని కంటి సమస్యలను అధిగమించాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22 వార్డు పరిధిలో స్థానిక కౌన్సిలర్ నడికూడ సరితాయాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ నరేందర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని వార్డులోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లజోడ్లు వెంటనే ఇస్తారని, ఇంకా ఎక్కువ సమస్యలు ఉన్నావారికి తయారు చేయించి వారం పది రోజుల్లో అందజేస్తారని వివరించారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో, మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో కంటి వెలుగు కార్యక్రమాలను దిగ్విజయంగా కొనసాగుతున్నామని, నియోజకవర్గ వ్యాప్తంగా అంధత్వ నివారణనే లక్ష్యంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. అదేవిధంగా షాద్‌నగర్ డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ విజయలక్ష్మీ కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించి వైద్యులు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ షాద్‌నగర్ పట్టణ మాజీ అధ్యక్షుడు నడికూడ యాదగిరియాదవ్, వార్డు యువజన విభాగం అధ్యక్షుడు నరేష్, కాలనీ వాసుసలు సుక్కమ్మ, భాగ్యమ్మ, ఇందిరమ్మ,, జయమ్మ, సంధ్య, కావ్య, మీనబి, కలమ్మ, కంటి వెలుగు టీం సభ్యులు రమాదేవి, భారతి, తుకారాం, ఆశ్విని, ఇఫ్తార్ రాణి, ఆశావర్కర్లు లావణ్య, లలిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు సన్నబియ్యం అందించడం అభినందనీయం

**- స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి**
**- స్త్రీశిశు సంక్షేమ శాఖ సమీక్ష సమావేశం**

**షాద్‌నగర్, మే 2, (ప్రభాతవార్త) :**
రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇకపై సన్నబియ్యం పంపిణీ చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ ప్రారంభోత్సవం సందర్భంగా తొలి సంతకం చేయడం అభినందనీయమనని స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ కేంద్రాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చిన్నారులు, మహిళల సంరక్షణ, భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి జిల్లాలో బాండెడ్ రిహాబిలిటేషన్ కోసం 10 లక్షల రూపాయల ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తుందని అన్నారను. ప్రతి గ్రామంలో బాల రక్షక కమిటీ ఏర్పాటు పై హర్షం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలు అమోఘమని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ దిలీప్, డీప్యూటీ సీఈఓ రంగారావు, డీడబ్ల్యూఓ మోతి మంచాల జడ్పీటీసీ స్త్రీ వికలాంగులు, శిశు సంక్షేమ, దుర్గాబాయ్ మహిళ శిశు వికాస కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి.

## ఐదవ రోజుకు చేరిన సమ్మె



సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు

**జిల్లెడు చౌదరిగూడ, మే 02,(ప్రభాతవార్త):**
తమ సమ్యలు సరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిర్వహించిన సమ్మె మంగళవారంతో ఐదవ రోజుకు చేరుకుంది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018వ సంవత్సరం పంచాయితీ రాజ్ నోటిఫికేషన్ ద్వార 2019సంవత్సరం ఏప్రిల్ 12న 9355మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులను మూడు సంవత్సరల ప్రొబెషనరి కాలపరిమితి విదించినట్లు తెలిపారు. 2022 ఏప్రిల్ నాటికి మూడు సంవత్సరాల కాలపరిమితి పూర్తి అయినప్పటికి జివో నెం 26ద్వార మరో సంవత్సరం పొడిగించినట్లు వివరించారు. 2023 ఏప్రిల్ 12నాటికి నాలుగు సంవత్సరాలు పూర్తి అయినప్పటికి ప్రభుత్వం మాత్రం జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయడం లేదని వారు తెలిపారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె విరమించబోమని వారు పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మల్లేష్, రాజునాయక్, జంగయ్య, రవి, గణేష్, వివేక్, శ్రీను, రాములు, మహెష్, తదితరులు పాల్గొన్నారు.

## మాయావతి సభను విజయవంతం చేద్దాం



గోడపత్రికను విడుదల చేస్తున్న బీఎస్పీ నాయకులు

**కొత్తూర్, మే 02, ప్రభాతవార్త :**
బహుజన్ సమాజ్ పార్టీ కొత్తూర్ మండలం ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి సభను విజయవంతం చేయాలని కొత్తూర్ పురపాలికలోని జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద కొత్తూర్ బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు దానాని ఇంద్రసేన ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 7వ తేది ఆదివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే మాయావతి సభకు ప్రతి ఒక్కరు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, బీసీ, ఆగ్రకుల పేదల అందరూ ఏకమై అవసరం ఉందని, ఈ బహుజన రాజ్యానికి అందరూ కంకణబద్దులై తెలంగాణ విముక్తికై పోరాడి, బహుజన రాజ్యం స్థాపనకు పాటుపడాలన్నారు. తెలంగాణ భరోసా సభ పేరుతో జరిగే ఈ జనసభకు కొత్తూర్ మండలం నుండి పెద్ద ఎత్తున్న తరలివచ్చి తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలన్నారు. బీఎస్పీతో ఏర్పడే బహుజన రాజ్యం తప్ప బీసీలకు విముక్తి లభించదన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ మండల ఉపాధ్యక్షులు ఎమ్మె శ్రీశైలం, మున్సిపాలిటీ అధ్యక్షులు గట్టు విష్ణు, మండల కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శులు గౌరీ గణేష్, మహిళా కన్వీనర్ కర్రోళ్ల అనిత, పార్టీ నాయకులు ఎర్రోళ్ల జగన్, మున్సిపాలిటీ నాయకులు రాజు ఉన్నారు.

## తెలంగాణ భరోసా సభను విజయవంతం చేద్దాం



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కర్రె శ్రీశైలం

**షాబాద్, మే 2, ప్రభాతవార్త :**
ఈనెల 7న హైదరాబాద్‌లో సరూర్‌నగర్ స్టేడియంలో తెలంగాణ భరోసా సభను విజయవంతం చేద్దామని బీఎస్పీ చేవెళ్ల నియోజకవర్గ ఉపాధ్యక్షులు కర్రె శ్రీశైలం పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ భరోసా సభ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈనెల 7న హైదరాబాద్‌లో సరూర్‌నగర్‌లో బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, మాజీ సీఎం మాయవతి బహిరంగ సభకు వస్తున్నందున మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న తరలిరావాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, ప్రదీప్, మహేందర్, యాదయ్య, నవీన్‌కుమార్, నర్సింలు, శ్రీనివాస్, మల్లేష్, చందు తదితరులు ఉన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో ..**

**జిల్లెడు చౌదరిగూడ, మే 05,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ బరోసా గోడ పత్రికను బీఎస్‌పి నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదిన హైదరాబద్‌లో బీఎస్‌సి ఆద్వర్యంలో తెలంగాణ బరోసా సభ నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాయవతి హాజరవుతున్నట్లు వారు వివరించారు. ఈ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఎస్‌పి నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మల్లెష్‌యాదవ్, బాలయ్య, నర్సింహులు, మహెందర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.



. చిన్నారులకు గ్రాడ్యూయేషన్ పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

**షాద్‌నగర్, మే 2, (ప్రభాతవార్త) :** ఫరూక్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అంగన్‌వాడీ గ్రాడ్యూయేషన్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, రంగారెడ్డి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ తాండ్రవిశాల శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే భిక్ష్వ కిష్టయ్య, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివిన చిన్నారులకు గ్రాడ్యూయేషన్ పట్టాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల చదువుకు భీజం పడుతుందని అన్నారు. ప్రతి చిన్నారి ఉన్నతంగా చదివి ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల చదువులకు అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు చెట్ల నర్సింహులు, ఎంపీడీఓ వినయ్‌కుమార్, ఛైల్డ్ దెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ నాగమణి, అంగన్వాడీ విద్యార్థులు, సూపర్‌వైజర్లు, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిది

**-జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి**



నందిగామ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పిట్టెల రాములను ఎన్నుకున్న నాయకులు

**నందిగామ మే 2,ప్రభాతవార్త :**
దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ కన్నతల్లీ వంటిదని,పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపుతో పాటు మంచి గౌరవం దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి అన్నారు. మంగళవారం నందిగామ మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింలు ఆధ్వర్యంలో నందిగామ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పిట్టెల రాములు ముదిరాజ్,ఉపాధ్యక్షులుగా సప్పిడి మహేష్,ఏ పూరినందం,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అగ్గి అశోక్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా చెన్నగల్ల యాదగిరి,ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా తడకల జంగయ్యను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాంరెడ్డి మాట్లాడుతూ...రాబోయే ఎన్నికల్లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా రూపుదిద్దుకుంటుందని,పార్టీ కార్యకర్తలు సైనికులా తయారై గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు చంద్రాపాల్ రెడ్డి ,కొమ్ముకృష్ణ,దేపల్లే, కుమార్ స్వామిగౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంతయ్య,కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్,చాకలి నర్సింలు,కుందారం వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం



చౌదర్‌పల్లిలో మాట్లాడుతున్న మండల కార్యదర్శి కుర్మయ్య

**తలకొండపల్లి మే2,ప్రభాతవార్త :** ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర బిజెపి ప్రభుత్వం కాలరాస్తోందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి కురుమయ్య అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వారోత్సవాల్లో భాగంగా తలకొండపల్లి మండలం చౌదర్‌పల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు,రైతులు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు గోపాల్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి కురుమయ్య,ప్రజాసంఘాల నాయకులు కానుగుల వెంకటయ్య,గ్రామ సర్పంచ్ చంద్రయ్య హాజరై మాట్లాడుతూ....కార్మికుల పోరాట ఫలితమే మే డే అని కాని నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను చట్టాలను కాలరాస్తూ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని విమర్శించారు.కార్మికుల కోసం భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు గొపాల్, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి,సహాయ కార్యదర్శి సత్యం చారి,కోశాధికారి మల్లయ్య, శంకర్, సత్యం,ఈశ్వర్, ఎల్లయ్య, రాములు, జంగయ్య, పంచాయతీ కార్మికులు బాలయ్య, నాగయ్య, రాములు, సత్యనారాయణ, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

**గట్టుఇప్పలపల్లిలో :** మండల పరిదిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జి.దైవానందం,కొమ్ము చెన్నయ్య,అంజయ్య, బద్దుల అంజయ్య,మసన వెంకటయ్య,కానుగుల ఆంజనేయులు, పవన్, వాల్మీకి,ఆటో సంఘం నాయకుడు జంగయ్య,యాదయ్య,పాల్గొన్నారు.

## బిజెపికు హఠావో దేశ్‌కొ బచావ్



ఇంటింటికి కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు

**కొత్తూర్, మే 02, ప్రభాతవార్త :**
ఏప్రిల్ 14నుండి మే 15వరకు నిర్వహిస్తున్న ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తూర్ పురపాలికలో సీపీఐ పార్టీ కొత్తూర్ మండల కార్యదర్శి షకీల్ ఆధ్వర్యంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... బీజేపీకు హఠవ్ దేశం బచావ్ పేరుతో దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో, ప్రతి జిల్లాలో, ప్రతి గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి దేశంలో జరుగుతున్న వివిధ రంగాల్లో అన్యాయాన్ని దేశ సమైక్యత సమగ్రతలకు వాటిలే ప్రమాదాలను ప్రజలకు వివరించడం కోసం ప్రతి ఇంటింటికి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గంలో ఏప్రిల్ 25న కొందుర్గు మండలంలో ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మంగళవారం కొత్తూర , నందిగామ ఉమ్మడి మండలంలో నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ నందిగామ మండల కార్యదర్శి గట్టు జంగయ్య, ఉప కార్యదర్శి ఎండీ హుస్సేన్, మైసయ్య, బీకేఎం ఆశోక్‌చారి, లక్ష్మయ్య, ఎండీ బసీ ద్, ఎండీ హుస్సేన్, ఎండీ మైముద్, సీపీఐ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## కొత్తూర్ మండల కవికి అరుదైన గౌరవం

**కొత్తూర్, మే 02, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కవి అక్కి నర్సింహులు గౌడ్‌కు అరుదైన గౌరవం దక్కింది. తెలుగు, వెలుగు జాతీయ కవితా సమ్మేళనంలో మల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కవి అక్కి నర్సింహులుగౌడ్‌కు పటన్ చెర్వు జిఎంసీ హాల్‌లో తెలుగు, వెలుగు సాహిత్య వేదిక ఎస్సీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అరుదైన గౌరవం దక్కింది. సమ్మేళనంలో సాహిత్య సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి దేశవ్యాప్తంగా 116మంది జాతీయ కవిలలో మన కొత్తూర్ మండలానికి చెందిన వ్యక్తి కావడం గర్వకారణం. సమ్మేళనంలో శ్రీఆలపాటి మూర్తి మొదలగు వారితో ప్రముఖ కవి అక్కి నర్సింహులుగౌడ్‌ని ఘనంగా సన్మానించారు.



ప్రముఖ కవి నరి సింహులుకు అవార్డు అందజేస్తున్న దృశ్యం

